# మెడికల్ షాపుల బందు




అఖిలభారత ఔషధ విక్రయ సంఘాల పిలుపుమేరకు జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుల ఆదేశాల అనుసారం బుధవారం నిర్వహించిన దేశవ్యాప్తంగా ఒక్కరోజు మెడికల్ షాప్ ల బందు విజయవంతం అయిందని కౌడిపల్లి కొల్చారం చిలిపిచెడు ఏరియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నం మనోహర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి అశోక్ పేర్కొన్నారు.



సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 21 మే 2026 పేజీలు : 10


# పేట కనకదుర్గ వైన్స్ లో కల్తీ మద్యం




నేడు కింగ్ ఫిషర్ లైట్ బీర్‌లో దుమ్ము మలిన పదార్థాలు..

మద్యం నాణ్యతపై ఎక్సైజ్ అధికారుల తనిఖీలు కరువు...




# ముందుకు సాగని కొనుగోళ్లు

**సంగారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు కొన్న ధాన్యం 26 శాతమే**

**లేబర్ కొరత.. అన్‌లోడింగ్ చేయని మిల్లర్లు**

**బలవంతంగా లారీలను కొనుగోలు కేంద్రాలకు మళ్లిస్తున్న రవాణాశాఖ అధికారులు**

**సంగారెడ్డి :** కాంగ్రెస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లు అస్తవ్యస్తంగా మారాయి. వారాల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నా ధాన్యం కొనుగోలు చేయడం లేదు. ప్రభుత్వం, అధికారుల తీరుపై రైతులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ధాన్యం సేకరణకు అన్ని ఏర్పాట్లు చేశామని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. కొనుగోలు కేంద్రాలకు లారీలకు రావడంలేదు. ఫలితంగా కాంటా పెట్టి రైతుల ధాన్యం కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది. లారీలు, గన్నీబ్యాగులు, లేబర్ కొరత వేధిస్తున్నా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పట్టించుకోవడం లేదని రైతులు మండిపడుతున్నారు.



# మాట తప్పేది లేదు







హామీ నెరవేర్చడమే లక్ష్యం

ఆడపిల్లకు ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నా

సర్పంచ్ మధుసూదన్ రెడ్డి

**కొల్చారం (ప్రజాజ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ అభ్యర్థి మేనిఫెస్టోలో ప్రకటించిన హామీల్లో భాగంగా మీ ఇంటి మహాలక్ష్మికి మా ఇంటి చిరు కానుక హామీల భాగంగా బుధవారం గ్రామంలో ఆరుగురు లబ్ధిదారులకు 5116 రూపాయలు కాడికి 30,696 /- అందజేసినట్టు తెలిపారు. 1. పోతరాజు లక్ష్మి భాస్కర్ 2. మంద వరలక్ష్మి ఛ శ్రీకాంత్ రాజ్. 3. నాన్నగారి కృష్ణవేణి ఛ సందీప్ 4. తాటి శోభ ఛ వెంకటేశం 5. నాగం చిత్ర నితిన్ 6. నాన్నగారి అర్చన ఛ హరీష్ లకు అందజేయడం. జరిగిందన్నారు. కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ అంకమ్మ నర్సింలు, పిఎసిఎస్ చైర్మెన్ మంద నాగయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుబోయిన అశోక్, ఉపాధ్యక్షుడు దార ప్రకాష్, వార్డ్ మెంబర్ రమావత్ సురేష్, నాగ రమేష్ నాయి కోటి రమేష్, వడ్ల లక్ష్మీపతి, రంగన్న గారి శ్రీనివాస్ రెడ్డి , రంగన్న గారి నాగార్జున రెడ్డి, కమ్మరి నవీన్ కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

## నేల సారాన్ని పెంచే జిలుగు విత్తనాల పంపిణీ ప్రారంభం

**50% సబ్సిడీతో పచ్చి రొట్టె విత్తనాలు**

**వెల్దుర్తి-మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) మే 20:** మాసాయిపేట్ మండల రైతులకు వ్యవసాయ శాఖ కీలక ప్రకటన చేసింది. నేల సారాన్ని పెంచే పచ్చి రొట్టె (జిలుగు) విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు వ్యవసాయ అధికారి కవిత తెలిపారు. 30 కిలోల విత్తన బస్తా ధర రూ. 2452.50 మాత్రమే కాగా, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విత్తనాల కోసం రైతులు తప్పనిసరిగా పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ జిరాక్స్ పత్రాలతో ఆన్లైన్ పర్మిట్ తీసుకొని, స్థానిక అగ్రోస్ దుకాణాల్లో విత్తనాలు పొందవచ్చని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఎకరానికి 12 నుంచి 15 కిలోల విత్తనం సరిపోతుందని,





విత్తనం వేసిన 40-45 రోజుల తర్వాత భూమిలో కలియదున్నితే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. పచ్చి రొట్టె పంట వాడకం వల్ల, నేల ఆరోగ్యం మెరుగుపడు తుందని, నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుం దని, భూసారం అభివృద్ధి చెందుతుందని, నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి పోషకాలు సహజసిద్ధంగా నేలకు అందుతాయన్నారు. రైతులు ఈ సబ్సిడీ విత్తనాలను వినియోగించుకొని అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాఖ అధికారులు పిలుపునిచ్చారు.

## లారీలు రావడంలేదంటూ రైతుల రాస్తారోకో

**కౌడిపల్లి ప్రజాజ్యోతి, మే 20:** తూకం వేసిన ధాన్యాన్ని తరలించేందుకు లారీలు అందుబా టులో లేకపోవడంతో ఆగ్రహించిన రైతులు బుధవారం రాస్తారోకో నిర్వహిం చారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని కొట్టాల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత 12 రోజులుగా లారీలు రాకపోవడంతో తూకం వేసిన ధాన్యం బస్తాలు కేంద్రంలోనే పేరుకుపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గుర య్యారు. ఈ నేపథ్యంలో రైతులు పెద్ద సంఖ్యలో చేరుకుని కౌడిపల్లి బస్టాండ్ వద్ద జాతీయ రహదారి 765డీపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. రహదారిపై రైతులు ఆందోళన చేయడంతో కొంతసేపు వాహనా ల రాకపోకలకు అంతరాయం ఏర్ప డింది. విషయం తెలుసుకున్న ఆర్ఐ విజయ లక్ష్మి, ఎస్సై అమర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. లారీ సమ స్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాకీ సుమలత, బెంది రమేష్, గట్ల శ్రీనివాస్ రెడ్డి,



బెంది రాజయ్య, కొండపురం శ్రీకాంత్, కుమ్మరి సతీష్, తిమ్మాపురం యాదయ్య, శీను, తిమ్మాపురం రమేష్, గురుబైన రాగీరు, బాకీ దినాకర్, గొల్ల కృష్ణ, మంతూర్ నవీన్‌తో పాటు గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## మహిళ సమైక్య సంఘాల సీఐలకు జీతాలు సకాలము చెల్లించాలి

– మహిళా సంఘాల సీఐలకు

వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారు

**మనోహరాబాద్‌మే 20(ప్రజాజ్యోతి) మనోహరాబాద్** మండలంలో ఆ యొక్క గ్రామాలలో మహిళ సమైక్య సంఘాలకు పనిచేస్తున్న సిఏలకు సరైన వేతనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిఐలు ఆరోపిస్తున్నారు. పలుమార్లు సంఘాలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని మైలేజ్ సంఘాలు వారికి అనుదైన రీచ్ లో సేవలు చేస్తున్న ప్రభుత్వం మమ్మల్ని గుర్తించడం లేదని సీఏ లో ఆరోపిస్తున్నారు. గ్రామంలో మహిళా సంఘాలకు దిక్సూచిగా ఉంటూ మేము సేగా పని చేస్తూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని మండలంలోని ఆయా గ్రామాల్లో సీఐలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా మహిళా సంఘాల సీఐలకు జీతభత్యాలు పెంచి ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## రైతులు అధైర్య పడొద్దు.. మధ్యవర్తులను ఆశ్రయించొద్దు

చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

27,600 మంది రైతులకు 286,60 కోట్ల

రూపాయలు రైతుల అకౌంట్లో జమ

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ (ప్రజాజ్యోతి) మే 20 :** రైతుల నుంచి చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని, రైతులు అధైర్య పడొద్దు అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ రైతులకు సూచించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి అదనపు కలెక్టర్ నగేష్, సివిల్ సప్లై అధికారులు, ఆర్డీవో లు, తహసిల్దార్ లు వ్యవసాయ శాఖ అధికారుల తో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. రైతుల వద్ద నుంచి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని, రైతులు అధైర్య పడొద్దు అని ,జిల్లాలో గతం కంటే అత్యంత వేగంగా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఎలాంటి అక్రమాలు లేకుండా పారదర్శకంగా రైతుల నుంచి ఈరోజు వరకు 200,602.200 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 39,541 రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసి, 27,600 మంది రైతులకు 286,60 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత స్పీడ్ అప్ చేసి, అకాల వర్షాల నుండి కాపాడడానికి టర్పాలీను కవర్లను అందుబాటులో ఉంచాలని, మిల్లర్లు అన్లోడింగ్ ప్రక్రియను సైతం త్వరిత గతిన చేపట్టాలనీ అధికారులను ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.

# మెడికల్ షాపుల బందు విజయవంతం






**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే20** అఖిలభారత ఔషధ విక్రయ సంఘాల పిలుపుమేరకు జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుల ఆదేశాల అనుసారం బుధవారం నిర్వహించిన దేశవ్యాప్తంగా ఒక్కరోజు మెడికల్ షాప్ ల బందు విజయవంతం అయిందని కౌడిపల్లి కొల్చారం చిలిపిచెడు ఏరియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నం మనోహర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి అశోక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్ ఔషధ అమ్మకాలను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని నిరసిస్తూ తలపెట్టిన బందు కు గాను అసోసియేషన్ పరిధిలో గల 44 మెడికల్ షాపులు సంపూర్ణంగా బందు చేసి ఐక్యతను చాటినందుకు ప్రతి మెడికల్ షాప్ యజమానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డి సి ఎ ఆజ్ఞానుసారం జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఆదేశాల కట్టుబడి అత్యవసర ఔషధాలను రోగులకు ఆయా మెడికల్ షాప్ లో ఇవ్వడంతో పాటు డి ఐ ప్రత్యేకించి ఎన్నుకోబడిన షాపుల ద్వారా సైతం అత్యవసర ప్రాణాపాయ రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఔషధాలను సరఫరా చేయడం జరిగింది. తోటి మెడికల్ షాప్ల యజమానులు అఖిలభారత కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ మెడికల్ షాపులను తెరిచి మందులను ఉంచినట్లయితే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు. దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సంపూర్ణ బందును ప్రజలు గమనించి సహకరించాలని అలాగే ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు సైతం వారి సంపూర్ణ మద్దతును ప్రకటించాలని విజ్ఞప్తి చేయడం జరిగినది. అఖిల భారత మెడికల్ షాపుల బంద్ లో భాగంగా ఏరియా మెడికల్ షాప్ల బంద్కు సహకరించిన ప్రజలకు పరోక్షంగా మద్దతు పలికిన ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యులకు అసోసియేషన్ తరపున వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఏరియా కోశాధికారి వెంకన్న, జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సందీప్ కుమార్, కాలేరు శ్రీనివాస్, రాజా గౌడ్, రెడ్యా, ఏరియా సభ్యులు నరసింహా రెడ్డి, హరీష్ రెడ్డి, హరి శంకర్ గౌడ్, అనిల్ కుమార్, ప్రశాంత్, ఆసిఫ్, ప్రేమ్ కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

**అల్లాదుర్గం మే 20 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని ముస్లాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మంచి బోధన అందుతుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మండల పరిధిలోని బహిరన్ దిబ్బ గ్రామంలో బుధవారం ముస్లాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులను కలిసి పిల్లలు పిఎం శ్రీ క్రింద ఎంపికైన జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పిల్లలను చేర్పించాలని వారు కోరారు. పాఠశాలలో అందిస్తున్న మెరుగైన విద్య, ఉపాధ్యాయుల బోధన, డిజిటల్ తరగతులు, సైన్స్ ల్యాబ్ ,కంప్యూటర్ విద్య, విశాలమైన గ్రంథాలయం, క్రీడా సౌకర్యాలు ,పరిశుభ్రమె _న వాతావరణం, విద్యార్థుల ప్రతిభ అభి వృద్ధి కి, చేపడు తున్న కార్య క్రమాలు, సాం స్కృతిక కార్యక్రమాల, గురించి తల్లిదండ్రు లకు వివరిం చారు. ప్రభు త్వం అంది స్తున్న ఉచి త పాఠ్య పుస్తకాలు యూనిఫారాలు, మధ్యా హ్న భోజ నం, అల్పాహారం, కిట్టు, తదితర మౌలిక సదుపాయాల గురించి విద్యా ర్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పిల్లలను పాఠశాలకు పంపాలని విజ్ఞప్తి చేశారు.పాఠశాల లో జరుగుతున్న విద్యాభి, వృద్ధికి తమ తోడ్పాటు ఉంటుందని పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపిస్తామని తల్లిదండ్రులు హామీ ఇవ్వడం జరిగిందని హెచ్ఎం రమేష్ పేర్కొన్నారు. కార్య క్రమం లో సర్పంచ్ వీరప్ప, ఉపాధ్యాయులు జనాం ర్ధన్, సంతోష్ యాదయ్య, కార్యదర్శి స్వరూప తో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పెద్ద శంకరంపేటలో స్వచ్ఛందంగా మెడికల్ షాపులు బంద్...




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఎన్ అశోక్ రావు ఆధ్వర్యంలో మెడికల్ దుకాణాలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు, అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ ఆన్లైన్ ఔషధాలను నకిలీ ఔషధాలను నిలిపివేయాలని ఇండియా లెవెల్ మెడికల్ షాపులు స్వచ్ఛందంగా బంద్ చేయడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ కన్నయ్య గారి రమేష్, చంద్రబాబు, మెడికల్ ఆోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు....

## నేడు ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు....



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** మెదక్ జిల్లా కలెక్టర్,జిల్లా వ్యవసాయ అధికారి,జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఆదేశాను సారము వ్యవసాయ ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నేడు గురువారం ఉదయం 9:00 గంటలకు స్థానిక రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై సమగ్ర వివరణపై,లివ్ పామ్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ రంగనాయకులు రైతులకు అవగాహన కల్పిస్తారు,మండల అధికారులు ,సర్పంచులు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు ,మాజీ జెడ్పిటిసిలు ఎంపీటీసీలు, రైతులు,ఆయిల్ ఫామ్ అవగాహన సదస్సును ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని, మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు,

# రైతులు నష్టపోతున్న ప్రభుత్వం పట్టించుకోదా





**బిజెపి నాయకుల ఆగ్రహం**

**తహసిల్దార్ కు వినతి పత్రం**

**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 20 :** అధికారుల, రైస్ మిల్లుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మండిపడ్డారు. బుధవారం మెదక్ పట్టణ,మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యంపై బిజెపి పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.రేవంత్ సర్కార్ నిర్లక్ష్యాన్ని బిజెపి నాయకులు నిలదీశారు. మెదక్ పట్టణ మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల తీరును బిజెపి పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా, మండల నాయకులు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. లారీల కొరత -- నిలిచిపోయి న రవాణా కొనుగోలు కేంద్రాల్లో కాంటా (తూకం) వేసిన వడ్లు సగానికి సగం కూడా ఇంకా రైస్ మిల్లులకు తరలించలేదన్నారు . లారీలు సకాలంలో రాకపోవడం వల్ల ధాన్యం బస్తాలు వారం రోజుల పాటు సొసైటీల వద్దనే మూలన పడి ఉంటున్నాయన్నారు. అకాల వర్షాలు -- టార్పాలిన్ల కొరత ప్రస్తుతం ఉరుముల తో కూడిన అకాల వర్షాలు పడుతుండటంతో తూకం వేసిన ధాన్యం తడిసి ముద్దవుతోంది. కాంటా అయిన బస్తాలను కాపాడటానికి కనీసం టార్పాలిన్ (టాపర్లు) కవర్లు కూడా ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. తీవ్రమైన ఎండల కారణంగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ఉంటూ ఎండదెబ్బకు గురవుతున్నారు. కాబట్టి తక్షణమే ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద వైద్య సదుపాయాలు (మెడికల్ క్యాంప్స్) ఏర్పాటు చేయాలి. రేవంత్ సర్కార్ ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి క్షేత్రస్థాయి పరిశీలన జరపాలి. యుద్ధప్రాతి పదికన వడ్లను కొనుగోలు చేసి మిల్లులకు తరలించకపోతే, బిజెపి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున రాస్తారోకోలు, ఆందోళనలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. “రైతును ఏడ్పించిన ఏ ప్రభుత్వమూ బాగుపడలేదు, అన్నదాతల ఉసురు తగలకుండా ఉండాలంటే ప్రభుత్వం తక్షణమే స్పందించాలి” అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో బెండె వీణ, లోకేశ్, ఎమ్మెలన్ రెడ్డి, కల్కి నాగరాజు. పబ్బా లక్ష్మణు, ఆకుల ప్రభాకర్, నల్లాల విజయ్,అల్లం మధు, బజ్జూరి బిక్షపతి, అంకం శ్రీను, లింగ రాజు.సన్నీ, గొల్ల కిరణ్,ఆముదం సాయిరాం,మెదక్ జిల్లా మరియు మండల బిజెపి కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్

**మెదక్ ఆర్డీవో రమాదేవి**



**మెదక్ (ప్రజాజ్యోతి) మే 20:** ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ పై సమావేశం ఆర్డీవో కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకతతో పని చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నారన్నారు. ఈ సమయంలో బీఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించి, ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరిస్తారన్నారు. ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా, వారి పేరు, మొబైల్ నంబర్, పోలింగ్ కేంద్రం వివరాల గురించి చర్యలు తీసుకోవాలని, విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు.బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు.బీఎల్ఓలు పాస్వర్డ్ లను ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఆర్ అధికారులు పాల్గొన్నారు.

# పేట కనకదుర్గ వైన్స్ లో కల్తీ మద్యం

## నేడు కింగ్ ఫిషర్ లైట్ బీర్‌లో దుమ్ము మలిన పదార్థాలు..

## మద్యం నాణ్యతపై ఎక్సైజ్ అధికారుల తనిఖీలు కరువు...

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ వైన్స్‌లో కింగ్ ఫిషర్ లైట్ బీర్ లో దుమ్ము లాంటి మలిన పదార్థాలు వచ్చాయని ఇక్కడికి వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేశారు .రెండు రోజుల క్రితం వైన్స్ పర్మిట్ రూంలో మద్యం సేవించిన వ్యక్తి మృతి చెందిన ఘటన మరవకముందే, నేడు కింగ్‌ఫిషర్ లైట్ బీర్‌లో దుమ్ము లాంటి మలినాలు కనిపించడం కల్తీ మద్యం అమ్ముతున్నారని ఇక్కడి స్థానికులు చెప్తున్నారు. రెండు రోజుల క్రితం సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం బాచేపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల అశోక్ వైన్స్ పర్మిట్ రూంలో మద్యం సేవించిన అనంతరం మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ ఘట నపై అనుమా నాలు వ్యక్తమవుతున్న సమయంలోనే బీర్ బాటిల్‌లో





దుమ్ము కనిపించడం మద్యం నాణ్యతపై మరిన్ని ప్రశ్నలను లేవనెత్తు తోంది. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న వైన్ షాప్ లపై చర్యలు తీసుకోవాలని వైన్స్‌లో విక్రయిస్తున్న మద్యం, బీర్ బాటిళ్లను వెంటనే తనిఖీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. బీర్ బాటిళ్లలో మలినాలు ఎలా వచ్చాయి ఎక్సైజ్ అధికారులు తనిఖీలు ఎందుకు చేయడం లేదు? అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రధాన రహదారిపై ఉన్న ఈ వైన్స్‌పై గతంలోనూ స్థానికులు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. బీర్ బాటిల్‌ను స్వాధీనం చేసుకుని పరీక్షలకు పంపాలని, మద్యం నాణ్యతపై పూర్తి స్థాయి విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.....

# గ్రామానికి తనయుని జ్ఞాపకర్థంతో



## వైకుంఠ రథాన్ని అందచేత.

**కొండాపూర్ ప్రజా జ్యోతి** తనయుడి జ్ఞాపకర్థం ఉండాలని గ్రామంలో రూ. 3లక్షల సొంత నిధుల ఖర్చుతో గ్రామానికి వైకుంఠరథాన్ని అందజేసి మానవత్వం చాటుకున్నాడు. బుధవారం గుంతపల్లి గ్రామానికి అందజేసిన వైకుంఠ రథాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. గుంతపల్లి గ్రామానికి చెందిన కలాల్ రామచందర్ గౌడ్ తన తనయుడు నిఖిల్ గౌడ్ జ్ఞాపకార్థం సొంత నిధులు ఖర్చు చేసి గ్రామ ప్రజల అత్యవసరాలకు చేయూతనివ్వడం మంచి పరిణామం అన్నారు. పుట్టిన ప్రతి మానవునికి గిట్టక మానదనే అర్థానికి పరమార్థం తెలిసేలా నిలిచే పనిచేయడం ఆదర్శంగా ఉందన్నారు. నిరుపేదగా పుట్టిన రైతుబిడ్డగా

# అప్పాజీపల్లి పంచాయతీ అభివృద్ధికి నిధులు





మంజూరు చేయండి ఎంపీని కలిసి వినతి పత్రం అందించిన సర్పంచ్ వెంకట్ గౌడ్ (గజినీ)

**కొల్చారం(ప్రజాజ్యోతి) మే 20** : మెదక్ పార్లమెంట్ మెదక్ మాదవనేని రఘుసం దన్ రావు ను అప్పాజీ పల్లి సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజినీ) కలిసి పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలనీ కోరుతూ వినతి పత్రం అందజేశారు. బుధవారం హైదరాబాద్ లో మెదక్ ఎంపీ రఘు నందన్ రావును అప్పాజీపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్, ఉపసర్పచ్ మరియు వార్డు సభ్యులందరు ఈక్రింది అంశాలను ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామంలో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలు సరిపోక గ్రామస్థులు, ముఖ్యంగా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాభివృద్ధిని కాంక్షించి, ప్రజల సౌకర్యార్థం ఈ క్రింది పనులకు నిధులు మంజూరు చేయవల సిందిగా ఎంపీని కోరారు. అప్పాజీ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సిసి రోడ్ల మురికి కాలువల నిర్మాణం కు గాను 20 లక్షలు ,అంగన్వాడి రెండు భవనాల నిర్మాణంకు గాను లక్షలు మంజూరు చేయా లనీ ఎంపీ కోరగా సానుకూలంగా స్పందిం చినట్టు తెలిపారు.అప్పాజీపల్లి గ్రామపం చాయతీ పరిధిలో సి.సి. రోడ్లు, సి.సి. డ్రైనేజీ మరియు అంగన్ వాడీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అంగన్వాడీభవనాలు చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు మెరుగైన వసతులు కల్పించేందుకు 2 నూతన అంగన్వాడీ భవనాల నిర్మాణం.(2) గ్రామపంచాయతీ కార్యాలయ భవనానికి మరమ్మత్తులు మరియు ఆధునీకరణ పనులు అంచనా వ్యయం: రూ. 10 లక్షలు,(3 )పి.సి. రోడ్లనిర్మాణం గ్రామంలోని ప్రధానవీధుల అభివృద్ధికి అంచనా వ్యయం రూ. 20 లక్షలు. (4) పి.సి. డ్రైనేజీ నిర్మాణం మురుగు నీటిపారుదల సౌకర్యం మెరుగుపరచడానికి అంచనా వ్యయం రూ.20 లక్షలు మంజూరు చేయాలంటూ ఎంపీ ని కోరినట్టు సర్పంచ్ వెంకట్ గౌడ్ తెలిపారు.ఎంపీ ని కలిసిన వారిలో పోతం శెట్టి పల్లి సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, నాయకులు కొమ్ముల రాజగౌడ్, మహేష్ గౌడ్,నవీన్ తదితరులు ఉన్నారు.

# జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

## రైతులు మద్దతు ధరను వినియోగించుకోవాలి : ఏఎంసి చైర్మన్ ఎం. సుధాకర్ రెడ్డి

**రాయికోడ్ మే 20 (ప్రజా జ్యోతి)** దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మునిపల్లి లోని చెల్మెడ కలాన్ గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ ఎం. సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం జొన్నలకు ప్రతి క్వింటాల్‌కు రూ.3,699 మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. ప్రతి ఎకరానికి గరిష్టంగా 10 క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. రైతులు అవసరమైన పత్రాలతో కేంద్రానికి వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దుర్గయ్య, గజొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం. రైతులు మద్దతు ధరను వినియోగిం చుకోవాలి. ఏఎంసి చైర్మన్ సుధాకర్ రెడ్డిరాయికోడ్, మే 20(ప్రజాజ్యోతి): మోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మునిపల్లి లోని చెల్మెడ కలాన్ గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ ఎం. సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం జొన్నలకు ప్రతి క్వింటాల్‌కు రూ.3,699 మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. ప్రతి ఎకరానికి గరిష్టంగా 10 క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. రైతులు అవసరమైన పత్రాలతో కేంద్రానికి వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దుర్గయ్య, గ్రామ సర్పంచ్ రాధాభాయ్ జోషి, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పీఏసీఎస్ కార్యదర్శులు శివారెడ్డి, వినోద్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.


## జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులు మద్దతు ధరను వినియోగించుకోవాలి : ఏఎంసి చైర్మన్ ఎం. సుధాకర్ రెడ్డి





**రాయికోడ్ మే 20 (ప్రజా జ్యోతి)** దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మునిపల్లి లోని చెల్మెడ కలాన్ గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ ఎం. సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం జొన్నలకు ప్రతి క్వింటాల్‌కు రూ.3,699 మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. ప్రతి ఎకరానికి గరిష్టంగా 10 క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. రైతులు అవసరమైన పత్రాలతో కేంద్రానికి వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దుర్గయ్య, గ్రామ సర్పంచ్ రాధాభాయ్ జోషి, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పీఏసీఎస్ కార్యదర్శులు శివారెడ్డి, వినోద్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.


## రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలు తప్పవు



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 20:** రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలు తప్పవని నారాయణఖేడ్ మున్సిపాలిటీ శానిటేషన్ అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మున్సిపల్ కమిష నర్ వి. ప్రశాంతి ఆదేశాల మేరకు రోడ్లపై చెత్త వేసిన దుకాణ యజమానులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ వాహనాల్లోనే వేయాలని సూచించారు. రోడ్లపై చెత్త వేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగడంతో పాటు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. పట్టణ పరిశుభ్రతకు సహకరించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణదారులు, వ్యాపారులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది టి.ప్రవీణ్ పాల్గొన్నారు.